జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 9-2-2026


# కరీంనగర్‌లో కబడ్డీ ఆట మొదలైంది

**కాంగ్రెస్-ఎంఐఎం మధ్య రూ.100 కోట్ల డీల్**

**కాంగ్రెస్, మజ్లీస్ పార్టీలను చిత్తుగా ఓడించండి**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ -కాషాయమయమైన కరీంనగర్**





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 8( ప్రజాజ్యోతి):** కరీంనగర్‌లో ఇప్పుడు కబడ్డీ ఆట మొదలైందని, కాంగ్రెస్--ఎంఐఎం వర్సెస్ 100 కోట్ల డీల్ నడిచాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.కరీంనగర్ నగరం బీజేపీ కాషాయ రంగుతో తళుక్కుమంది. కరీంనగర్ కలెక్టరేట్ రెవెన్యూ గార్డెన్స్ నుంచి ప్రారంభమైన బీజేపీ విజయ సంకల్ప ర్యాలీ ప్రతిమ మల్టిప్లెక్స్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర స్వామి ఆలయం, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా టవర్ సర్కిల్‌కు చేరుకుంది. భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడంతో టవర్ సర్కిల్ కాషాయ సంద్రంగా మారింది.ర్యాలీ అనంతరం టవర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

మిగతా 5లో...




# కరీంనగర్‌పైనే పార్టీల దృష్టి

**- బీజేపీ ప్రచార సారధిగా బండి సంజయ్**

**- కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు తుమ్మల, శ్రీధర్‌బాబు**

**- గులాబీ దండుకు గంగుల, వినోద్ అండ - హోరెత్తుతున్న ప్రచారం**

**కరీంనగర్ :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన కైవసం చేసుకోవడాన్ని అన్ని రాజకీయపార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుండగా అన్ని పార్టీలు ప్రచార దూకుడును పెంచాయి. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి జిల్లాలో పర్యటించి వెళ్లిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్పొరేషనపై దృష్టిసారించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ కార్పొరేషనపై బీజేపీ కాషాయ పతాకాన్ని ఎగురవేస్తామని అందరికంటే ముందుగానే ప్రకటించారు. రెండునెలలుగా వ్యూహ రచన చేసి అభ్యర్థుల ఎంపిక నుంచి అన్ని డివిజన్లలో ప్రచారం వరకు అన్ని బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకున్నారు. ప్రచార రథంపై ఉదయం కరీంనగర్ జిల్లా పరిధిలోని ఇతర మున్సిపాలిటీలలో ప్రచారం చేస్తూ సాయంత్రానికి కార్పొరేషనకు చేరుకుని రోజూ ఐదు నుంచి 10 డివిజన్లలో కార్నర్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# సిర్రం శిరీష ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..

**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**26వ వార్డులో కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం**

**వేములవాడ, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సిర్రం శిరీష ప్రసాద్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పార్టీలకు అతీతంగా ఎల్‌ఓసీలు ఇచ్చి ప్రాణాలు కాపాడామని తెలిపారు. అలాగే పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేశామని







అన్నారు.రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, సాయిరక్ష జంక్షన్ నుంచి మల్లారం రోడ్ జంక్షన్ వరకు రూ.97 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. తాను ఎమ్మెల్యేగా వచ్చిన రెండు సంవత్సరాల కాలం నుంచి మంచికి--చెడుకి ప్రజల బిడ్డగా మీ వెంటనే ఉంటున్నానని, ప్రజల కష్టాలే తన కష్టాలుగా భావిస్తున్నానని చెప్పారు.ఇంతకు ముందు ప్రజలు గెలిపించిన నాయకులు వేరే దేశాల్లో ఉండి పాలన చేశారని విమర్శించిన ఆయన, తాను మాత్రం వారంలో ఏడు రోజులు ప్రజలతోనే ఉంటూ సేవ చేస్తున్నానని అన్నారు. తాను నిలిపిన అభ్యర్థి సిర్రం శిరీష ప్రసాద్‌ను గెలిపిస్తే, ఏ పని ఉన్నా నేరుగా తన ఇంటికే రావచ్చని, తన ఇంటి తలుపులు 24 గంటలు ప్రజాసేవ కోసం తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్, నామాల లక్ష్మిరాజం, ముప్పిడి శ్రీనివాస్, పొంచెట్టి శంకర్, ముప్పిడి శ్రీధర్, నామాల పోచెట్టి, బండ శ్రీనివాస్, బొడ్డు రాములు, వెలిచాల మల్లేశం, వంగల మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే 26వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆశ కాదు-ఆశయం గెలవాలి

**-31వ వార్డులో కారు జోరు-మార్పు నినాదంగా ముందుకు దూసుకెళ్తున్న ఎలుగురి శ్వేత కిరణ్**





**కోరుట్ల,ఫిబ్రవరి 08 ప్రజాజ్యోతి:**
ఆశ ఉన్నవారిని కాదు ఆశయం ఉన్నవారిని గెలిపించండి అనే నినాదంతో 31వ వార్డులో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కారు గుర్తుతో పోటీ చేస్తున్న ఎలుగురి శ్వేత కిరణ్ ఇంటింటిప్రచారంతోప్రజలమనసులుగెలుచుకుంటున్నారు.ప్రచారంలో భాగంగా ప్రతి గడపను తట్టుతూ, ప్రతి కుటుంబంతో ఆత్మీయంగా మాట్లాడుతూ నాకు డబ్బుపై కానీ, అధికారం పై కానీ ఆశలేదు కేవలం వార్డు అభివృద్ధే నా ఎజెండా. ప్రజల సేవే నా లక్ష్యం అని స్పష్టంగా చెబుతున్నారు.వార్డు సమస్యలు తనకు బాగా తెలుసని, డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై తొలి ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా,



ప్రజలతో కలిసి పనిచేసే కౌన్సిలర్‌గా నిలవాలన్న ఆశయమే తనను ఈ ఎన్నికల బరిలో నిలబెట్టిందని పేర్కొన్నారు. ప్రచారానికి వస్తున్న ప్రజాదరణ గమనిస్తే, ఈసారి 31వ వార్డులో నిజంగానే మార్పు మొదలైనట్టు కనిపిస్తోంది. మహిళలు, యువత, వృద్ధులు అన్నివర్గాల నుంచి అనూహ్య స్పందన లభిస్తుండటంతో ఈసారి కొత్త యుగానికి నాంది పడుతుంది అన్న నమ్మకం వ్యక్తమవుతోంది.ప్రజలంతా పేరుపేరునా తనకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారని, భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని శ్వేత కిరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజారాంపల్లికి ఏలేటి వంశీయుల సేవలు ఎనలేనివి,రాజారాంరెడ్డి గొప్ప దార్శనికుడు

**విగ్రహ ఆవిష్కరణలో మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్**

**ఎండపల్లి,ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :**
ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో ,గ్రామ నిర్మాణంలో ప్రత్యేక పాత్ర పోషించిన గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఏలేటి వంశీయులు ఏలేటి రాజారాంరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి విచ్చేసి ఏలేటి వంశీయులు ఏర్పాటు చేసిన ఏలేటి రాజారాం రెడ్డి ,కాంస్య విగ్రహాన్ని ఆదివారం రోజున సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజారాంపల్లికి ఏలేటి వంశీయుల సేవలు ఎనలేనివి,ఏలేటి రాజారాంరెడ్డి గొప్ప దార్శనికుడు. అని వ్యాఖ్యానించారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ,దాన స్వభావి,గ్రామ నిర్మాణంలో అభివృద్ధిలో తమకంటూ గుర్తింపు సంపాదించుకొని, గ్రామ నిర్మాణంలో ప్రజల సౌకర్యార్థం, తమ సొంత భూములను సైతం దానం చేసిన గొప్ప దార్శనికుడు



రాజారాంరెడ్డి అని తెలిపారు,అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా మండల సర్పంచ్ లకు,అలాగే దాతలు ఏలేటి వంశీయులకు ఘన సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ సంగ రమేష్,ఉప సర్పంచ్ మెరుగు జానీ,గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు,ఏలేటి వంశీయులు,మండలంలోని సర్పంచ్ లు,గ్రామస్తులు, ఏలేటి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి చలి బోనాలు

**గంభీరావుపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**
గంభీరావుపేట మండలం కేంద్రంతోపాటు ముస్తఫా నగర్ గ్రామంలో ఆదివారం రోజున గ్రామదేవత పోచమ్మ తల్లి చలి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే ఈ వేడుకను గ్రామస్తులు అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు చలి బోనాలు సిద్ధం చేసి, గ్రామ వీధుల గుండా శోభాయాత్రగా పోచమ్మ తల్లి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం పోచమ్మ తల్లికి నైవేద్యంగా బోనాలు సమర్పించి, తమ కుటుంబాల శ్రేయస్సు, ఆరోగ్యం, మంచి వర్షాలు కురవాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ బోనాల వేడుకలో మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లి కి బోనాల సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్, వార్డు సభ్యులు ఏగదండి అర్జున్,



చెరుపల్లి సాగర్,మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగ

**- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యుత్ అధికారులు**



**కొడిమ్యాల,ఫిబ్రవరి 08,(ప్రజాజ్యోతి):**
మండలం నాచుపల్లి గ్రామంలోని నవాబుపేట కాలనీలో విద్యుత్ వైరు ప్రమాదకరంగా వేలాడుతూ ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతోంది.ఒక వ్యక్తి తన అవసరాల కోసం విద్యుత్ తీగలకు అక్రమంగా వైరు తగిలించడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వైరు కిందకు వేలాడుతూ ఉండటంతో చిన్నపిల్లలు,కాలనీ వారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలియజేసినా స్పందన లేకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే చర్యలు తీసుకుని ప్రమాదాన్ని నివారించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# పారిశుద్య కార్మికులకు దుప్పట్లు వితరణ



**కొడిమ్యాల,ఫిబ్రవరి 08,(ప్రజాజ్యోతి):**
మండలం కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన 24 మంది పారిశుద్ధ్య కార్మికులకు జిఎస్ఆర్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం దుప్పట్లు వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ రెడ్డి,నాయకులు గుర్రం ప్రవీణ్,చొక్కాల నాగార్జున,రంజిత్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిపాటీ రాజశీ 87వ జయంతి వేడుకలు

**గంభీరావుపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండల



కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పాటీ రాజశీ 87వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ, పాటీ రాజశీ మాజీ విద్యా శాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల గుండెచప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గవర్నమెంట్ హాస్పిటల్ ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది అని, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రసన్న సాయి ప్రణీత ప్రేమ్ కుమార్ జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం వార్డ్ మెంబర్ రెడ్డి మల్ల రాజనర్సు కూర సురేష్ మల్యాల రాజ్వీర్ దోసల ఉపేంద్ర దోసల విజయ్ కుమార్ దోసల రామచంద్రం తోలేటి సుదర్శన్ దోసల ప్రేమ్ కుమార్ గొల్ల నిశాంత్ షెరిపల్లి భానుచందర్ శేరి పెల్లి బాలకిషన్ పాటీ నితిన్ కుమార్ మద్దెల బాలరాజు చంద్రయ్య పాటి కైలాసవ్వ షేర్ పెల్లి ఈరబాయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కుటుంబానికి ఆలయ ఫౌండేషన్ భరోసా



**వీణవంక, ఫిబ్రవరి 8,( ప్రజాజ్యోతి ):**
ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వాల్బాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వేముల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతిచెందగా, ఆయన కుటుంబానికి, ఆలయ ఫౌండేషన్ తరఫున రూ.10,000 విలువైన చెక్కును అందజేశారు.గత పదేళ్లుగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలలో ఆలయ ఫౌండేషన్ విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తలసీమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, వికలాంగుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి జైపూర్ ఫుట్ అమరిక, అలాగే ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ వంటి సేవలు అందిస్తోంది.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా స్వగ్రామంపై మమకారం చూపుతూ సేవా కార్యక్రమాలకు మార్గనిర్దేశం చేస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ కి ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, అందె కుమార్, నామని విజేందర్, నామని అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి కార్యాలయం కు ప్యూరిఫైడ్ వాటర్ వితరణ

**గంభీరావుపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున కీర్తిశేషులు చీర్లవంచ దుబ్బరాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాస్ రాజేష్ గ్రామపంచాయతీకి ఆక్వా ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ ముందుకు వచ్చి 10,000 రూపాయల విలువగల వస్తువులు అందజేశారు.వారితోపాటు మెడ (కండక్టర్) ఎల్లయ్య జ్ఞాపకార్థం డాక్టర్ మెడ మహేష్ –మెడ భాస్కర్ మూడు సీలింగ్ ఫ్యాన్లు గ్రామ పంచాయతీ కార్యాలయంకు అందజేశారు. ముందుకు వచ్చి ఇచ్చినటువంటి వారికి కుటుంబ సభ్యులకు గ్రామపంచాయతీ సర్పంచ్ నాగపురి బాలరాజ్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఇచ్చిన వారికి గ్రామ పంచాయితీ ఆవరణంలో పాలకవర్గంతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గంగపుత్ర నూతన కార్యవర్గం ఎన్నిక

**కొనరావుపేట: ఫిబ్రవరి.08(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులుగా కూర బాబు,ఉపాధ్యక్షులు మూడారి నర్సయ్యా,కోశాధికారి కొమ్మ కాశిరాజం లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ అభివృద్ధి సామాజిక ఐక్యత యువతకు ప్రోత్సాహం సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి లక్ష్యాలతో నూతన కార్యవర్గం పనిచేస్తుందని తెలిపారు సంఘం ద్వారా మత్స్యకారుల సమస్యల పరిష్కారం ప్రభుత్వ పథకాల సద్వినియోగం ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



# చొప్పదండి మున్సిపాలిటీని బీజేపీ కి అప్పగించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**చొప్పదండి, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిథి గా హాజరయ్యారు. మున్సిపాలిటీ ను బీజేపీ కి అప్పగిస్తే కేంద్రం నిధులతో స్మార్ట్ చొప్పదండి గా మారుస్తానని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారం లో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏమి అబివృద్ధి చేయలేదని , అలాగే 2 ఏళ్ళుగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అబివృద్ధికి దూరంగా ఉందని విమర్శించారు.బిజెపినీ గెలిపిస్తే తోగురుమామిడికుంట ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జినీ తనే స్వయంగా తన నిధులతో నిర్మిస్తానని అన్నారు. అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను, డ్రైనేజీలను పూర్తిచేస్తామని , మినీ ట్యాంక్ బండ్, ప్రభుత్వ స్థలం లో క్రీడాబివృద్ధికి స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ సురభి నవీన్ రావు, మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, మండల అధ్యక్షులు మొగిలి మహేష్, సీనియర్ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, తోట కోటేష్,బిజెపి పార్టీ అభ్యర్థులు పెంచికుల రమాదేవి , చేపూరి హేమ, చిల్ల అర్చన,వడ్లూరి సుధాకర్,పెద్దెలి గీతాంజలి, సార్ల కనకయ్య, గుండేటి అనుదీపిక, రాజన్నల రాజు, దుంప వెంకటేష్, గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి,అనుకరి సాయి కృష్ణ , బత్తిని కవిత, జిట్టా మంగ, సంగ లహరిక , నరేష్, కుమార్, శ్రీనివాస్, శివ, కళ్యాణ్ ,రామకృష్ణ ,మల్లేష్, సమర్ ,మహేష్ వేణు వార్డ్ కి చెందిన ఇన్చార్జులు పాల్గొన్నారు.



# శాంతియుత ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలి

## డీఎస్పీ రాములు

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి:**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని మెట్‌పల్లి డీఎస్పీ రాములు విజ్ఞప్తి చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మెట్‌పల్లి పట్టణంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే ఈ ఫ్లాగ్ మార్చ్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో చట్ట విరుద్ధంగా ప్రవర్తించే వారు, గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలంతా ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని డీఎస్పీ రాములు కోరారు.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రొండ్ల అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మినీ జీపీఎల్ ,క్రికెట్ టోర్నమెంట్




**గంగాధర ఫిబ్రవరి 08:(ప్రజా జ్యోతి):**
సీజన్ వన్ విన్నర్స్ గా నిలిచినా శ్రీహరి సోల్జర్స్ టీమ్.బహుమతులు ప్రదానం చేసిన ఒడ్నాల యగ్నేష్ సర్పంచ్ దాసరి శంకరయ్య యువ నాయకుడు తాగూర్.

గంగాధర మండల ఉప్పరమాల్యాల గ్రామంలో గత మూడురోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ దాదాపు 6 టీమ్స్ పాల్గొనడం జరిగింది.మొదటి బహుమతి శ్రీహరి సోల్జర్స్ రెండోవ బహుమతి లడ్డు 11 టీమ్ నిలిచారు. టోర్నమెంట్ కి విచ్చేసిన ముఖ్య అతిధులు సర్పంచ్ దాసరి శంకరయ్య రంగారావుపల్లి మరియు యువ నాయకులు ఓడ్నాల యగ్నేష్, యువ నాయకుడు తాగూర్,చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.ఇ కార్యక్రమంలో పాల్గొన్న ,చెక్కబండి ప్రశాంత్ రెడ్డి ,బెజ్జంకి కిరణ్,దూలం ప్రవీణ్, కమాటం శ్రీనివాస్, బిట్టు, గుండ్ల సందీప్, పాల్గొన్నారు. పిల్లి మహేష్, బీమా హరీష్, సాయి, మోతె మధు రెడ్డి, మధు, అంజి, వంశీ, విజయ్, పవన్, అరుణ్,మరియు క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్రల వల్ల పరిశీలనశక్తి,అవగాహన పెంపొందుతుంది

-ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి

-విజ్ఞాన విహార యాత్రలో గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



ఎండపల్లి,ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి): విజ్ఞాన విహారయాత్రల వల్ల విద్యార్థులకు తరగతి గది అవతల ప్రత్యక్ష అభ్యాస అనుభవాన్ని అందిస్తాయి. శాస్త్రీయ,చారిత్రక, ప్రదేశాలను సందర్శించడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించి ఉత్సాహాన్నిఇస్తాయి. విద్యార్థులలో పరిశీలనా శక్తిని,అవగాహనను పెంచేందుకు దోహదపడతాయి అని గుల్లకోట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు,విజ్ఞాన విహారయాత్రలో భాగంగా అది ఆదివారం రోజున ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ కోమటి చెరువు సరస్వతి మాత ఆలయం ,హిడెన్ కాసిల్ (మధ్యయుగ కోట లాంటి వాస్తు శిల్పం) ను సందర్శించి,సాగు తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన వివరములు,ఆటపాటలతో ఆహ్లాదకరమైన సాహసోపేతమైన క్రీడలకు సంబంధించిన హిడెన్ క్యాస్టిల్లో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రమాదేవి,మాలతి, ప్రశాంత్ నరేష్ కుమార్ ,కృష్ణారెడ్డి పూర్వ ప్రాథమిక బోధకురాలు శిరీష 61 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ,పట్టణంలో ఏ.ఎస్. పి.ఆధ్వర్యంలో,పోలీస్,ఫ్లగ్,మార్చ్





వేములవాడ, ఫిబ్రవరి, 8:ప్రజాజ్యోతి: వేములవాడపట్టణంలోఆదివారం,రోజున,ఏఎస్పి,ఆధ్వర్యంలో,150 మందిపోలీస్‌లతోఫ్లాగ్,మార్చ్‌నిర్వహించారు. ఈసందర్భంగాఏఎస్పీమా ట్లాడూచు, 11వ తేదీ రోజున జరిగే మునిసిపల్ ఎన్నికల,సందర్భంగా, ప్రజల్లో, శాంతి, ధైర్యం కొరకు, 150మంది పోలీసులు తో ఫ్లాగ్ మార్చ్ చేశామని చెప్పారు. ప్రజలు స్వతంత్రముగా ఓటు హక్కు వినియోగించుకోవాలి,రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు, రాజ్యాంగం పట్ల నమ్మకం తో,ధైర్యంగా ఎలాంటి ప్రలో బలకులొంగకుండా, ఓటు వేయాలి, ప్రజలు అందరు, ప్రతి ఒకరు, రేపటి మీపిల్లల, భవిష్యత్తు, కొరకు, మంచి సమాజం నిర్మాణం కొరకు, స్వతంత్రముగా, నిర్భయంగా,రాజ్యాంగంమీకుఇచ్చినఓటుహక్కును,సద్వినియోగంచేసుక ోవాలి,అనిఅన్నారు. ఈకార్యక్రమంలోపట్టణసి.ఐ,వీరప్రసాద్,ఎస్,ఐ,లు, రాంమోహన్,ఎల్లగౌడ్,ఏ.ఎస్,ఐ,లు,పోలీసులు,ఎలక్ట్రానిక్,మీడియా,ప్రి ంట్,మీడియామిత్రులు, ప్రజలు పలు గోన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అండ




మేడిపల్లి ఫిబ్రవరి 8( ప్రజాజ్యోతి): మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా సేవా కార్యక్రమంమేడిపల్లి మండలం, కట్లకుంట గ్రామానికి చెందిన బోండ్ల ముత్తమ్మ – రాములు గారి కుటుంబం ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తమ గుడిసెతో పాటు జీవనానికి అవసరమైన సమస్తాన్ని కోల్పోయి నిస్సహాయ స్థితిలో నిలిచిపోయారు. ఈ హృదయ విదారక పరిస్థితిని తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల మానవత్వంతో స్పందించి,లయన్స్ క్లబ్ సభ్యుడు సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. ఆదివారం రోజు కట్లకుంట గ్రామంలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో రూ. 10,000/- నగదు 25 కిలోల బియ్యం వంట సామగ్రి దుప్పట్లు, చీర బట్టలు బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల పక్షాన అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ,గూడు చెదిరిన కుటుంబానికి మళ్లీ ఆశ కలిగించడమే మా సేవా సంకల్పం. మన చిన్న సహాయం ఒక కుటుంబానికి కొత్త జీవితం ఇవ్వగలదు. అని తెలిపారు. సేవ, సానుభూతి, మానవత్వమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ కొమ్ముల జీవన్ రెడ్డి, కోశాధికారి లయన్ నల్ల గంగాధర్, జోన్ చైర్మన్ లయన్ గంద్ర అజయేందర్ రావు, డిస్ట్రిక్ట్ చీఫ్ కోఆర్డినేటర్లు లయన్ చాప కిషోర్,లయన్ పోతని ప్రవీణ్,లయన్ మంచాల జగన్, సభ్యులు లయన్ పిడుగు గుణాకర్ రెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బస్టాండ్ ఆవరణలో వృద్ధుడి మృతి

కొడిమ్యాల, ఫిబ్రవరి 08,(ప్రజాజ్యోతి):గుండెపోటుతో కొడిమ్యాల బస్టాండ్ ఆవరణలో వృద్ధుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కొడిమ్యాల మండలం సంద్రాలపల్లి గ్రామానికి చెందిన ఇత్నవేని చిన్న శంకరయ్య అనే వృద్ధుడు అస్వస్థతకు గురైన అతన్ని చికిత్స కోసం హాస్పిటల్‌కు తీసుకెళ్లే క్రమంలో కొడిమ్యాల బస్టాండ్ లో బస్సు కోసం చూస్తుండగా బస్టాండ్ ఆవరణలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. వెంటనే అంబులెన్స్ కు స్థానికులు సమాచారం అందించగా 108 సిబ్బంది వృద్ధుడిని పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనతో బస్టాండ్ పరిసరాల్లో విషాద వాతావరణం నెలకొంది.



# కోరుట్ల 18వ వార్డ్‌లో ఎంఐఎం జోరు

## అడ్వకేట్ ఫసియుద్దీన్‌కు పెరుగుతున్న ప్రజల మద్దతు







కోరుట్ల,ఫిబ్రవరి 08 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలోని 18వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ వార్డులో ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తేహాదుల్ ముస్లిమీన్ ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా అడ్వకేట్ ఫసియుద్దీన్ బరిలో నిలవడంతో ప్రజల్లో విశేష స్పందన కనిపిస్తోంది. చదువుకున్న వ్యక్తిగా, న్యాయవాద వృత్తి అనుభవంతో ఫసియుద్దీన్‌కు వార్డ్ సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యలపై స్పష్టమైన దృక్పథంతో ముందుకు రావడం ఆయనకు బలంగా మారింది. సమస్యలపై పోరాడే తత్వం, అధికారులను నిలదీసే ధైర్యం, ప్రజలతో నేరుగా మమేకమయ్యే శైలి ఈ మూడు లక్షణాలు ఫసియుద్దీన్‌కు ప్రజల నమ్మకాన్ని తెచ్చిపెట్టాయని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇంటింటా ప్రచారంలో వార్డు వాసులు చూపిస్తున్న స్పందన ఎంఐఎం బలాన్ని మరింత పెంచుతోంది. ఎంఐఎం వైపు మళ్లుతున్న ఓటర్లు ఇటీవలి రోజుల్లో 18వ వార్డులో ఓటర్ల ధోరణి స్పష్టంగా ఎంఐఎం వైపే మళ్లుతోందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అభివృద్ధి, పారదర్శకత, సమస్యల పరిష్కారం ఈ అంశాలపై ఫసియుద్దీన్ ఇచ్చిన హామీలు ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. వార్డు అవసరాలకు తగ్గ ప్రణాళికలు, యువతతో ప్రత్యేక సమావేశాలు, మహిళల సమస్యలపై దృష్టి ఇలాంటి వ్యూహాలతో ఎంఐఎం ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే ఈసారి 18వ వార్డులో ఎంఐఎం జెండా ఎగురుతుంది అనే నమ్మకం బలపడుతోంది. మొత్తానికి, కోరుట్ల 18వ వార్డులో ఎంఐఎం పార్టీ అభ్యర్థి అడ్వకేట్ ఫసియుద్దీన్‌కు లభిస్తున్న ప్రజల మద్దతు చూస్తే, ఈ ఎన్నికల్లో ఫలితం ఎంఐఎం వైపే మళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు స్పష్టంగా చెబుతున్నాయి.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ధర్మారం,ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి న్యూస్):మండలంలోని పత్తిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు పత్తిపాక గ్రామంలోని సర్పంచ్ మందాల శ్రావణి హరీష్,వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆరుగురు లబ్ధిదారులకు 239000/- రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లెం జలపతి రెడ్డి, కోయడ రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ పూసాల మల్లేశం, ఏదుల్ల.అంజయ్య,జోగుల. లక్ష్మి కొమురయ్య,కర్నె .నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారానికి రేపటితో తెరపడనుంది

## కోరుట్ల 33 వార్డులలో హోరెత్తుతున్న ప్రచార జోరు

**కోరుట్ల, ఫిబ్రవరి 08 ప్రజాజ్యోతిః**

కోరుట్ల పట్టణంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగియనున్న నేపథ్యంలో, 33 వార్డులలో రాజకీయ వాతావరణం ఉత్కంఠగా మారింది. చివరి అవకాశం కావడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ఇంటింటి ప్రచారం, వీధి సమావేశాలు, రోడ్ షోలు, మైక్ ప్రచారాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.వార్డులోని ప్రతి ఓటరు కీలకంగా మారడంతో అభ్యర్థులు వ్యక్తిగత హామీలు, అభివృద్ధి ప్రణాళికలతో ప్రజల మనసులు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నారు. డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై స్పష్టమైన హామీలతో పాటు, మీ సమస్యలకే మా ప్రాధాన్యం అంటూ ప్రజల మధ్యకు వెళ్తున్నారు.ప్రచారం ముగిసేలోపు గెలుపు దిశగా ఆధిక్యం సాధించాలన్న ఉద్దేశంతో అభ్యర్థులు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మద్దతుదారుల నినాదాలు, జెండాల హడావుడితో 33 వార్డులలో మొత్తం రాజకీయ రణరంగాన్ని తలపిస్తోంది. ఇక రేపటితో ప్రచారానికి తెరపడనుండటంతో, ఓటర్లు కూడా ఎవరి మాటలకు ఆకర్షితులవుతారన్నది ఆసక్తికరంగా మారింది.మొత్తంగా, ప్రచార ముగింపు వేళ 33 వార్డులలో విజయం ఎవరి వైపు మొగ్గుతుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# పురపాలక వార్డులలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన




**చొప్పదండి ,ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా 3,6,8,9,10,14 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు మద్దతుగా చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదివారం సుడిగాలి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. చొప్పదండి పట్టణంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నామని, అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# విహారయాత్రలో ఉపాధ్యాయులు విద్యార్థులు

**ధర్మారం, ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి న్యూస్):**మండలంలోని రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.సాధారణంగా విద్యార్థులను మాత్రమే విజ్ఞాన విహారయాత్రలకు తీసుకెళ్లే సాంప్రదాయానికి భిన్నంగా,ఈసారి తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేశారు. ఆదివారం నిర్వహించిన విహారయాత్రలో భాగంగా రామప్ప,లక్నవరం,మేడారం ప్రాంతాలను సందర్శించి వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.నాలుగో తరగతి పాఠ్యాంశంలో ఉన్న రామప్ప, లక్నవరం ప్రదేశాలపై ప్రధానోపాధ్యాయుడు సముద్రాల వంశీమోహనాచార్యులు వివరిస్తూ,రామప్ప ఒక శిల్పి అని,అతని కళాప్రతిభకు ముగ్ధుడైన రేచర్ల రుద్రుడు దేవాలయానికి అతని పేరునే నామకరణం చేసినట్లు వివరించారు.శాండ్ టెక్నాలజీతో ఈ ఆలయం నిర్మించబడిన విషయాన్ని వివరించారు.ఈ విహారయాత్రలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ ప్రమీల, ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, వార్డు సభ్యులు సునీత తదితరులు పాల్గొన్నారు.



# స్థల పరిశీలనలకే పరిమితమైన బుగ్గారం కే.జీ.బి.వి

## -రెండేళ్లయినా మొదలుకాని నిర్మాణం-ధర్మపురి కస్తూర్బాలోనే బుగ్గారం విద్యార్థులకు తరగతులు

**బుగ్గారం,ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి) :**

బుగ్గారం మండల కేంద్రానికి రెండు సంవత్సరాల క్రితం మంజూరైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ఇప్పటికీ ఆశలకే పరిమితమై ఉంది. విద్యాలయం మంజూరు చేసిన నాటి నుంచి అధికారులు పలుమార్లు స్థల పరిశీలనలు చేసినప్పటికీ, భవన నిర్మాణ పనులు మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. దీంతో బుగ్గారం మండలంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కేజీబీవీ మంజూరు అయిన వెంటనే ఆరో తరగతిలో ప్రవేశాలు ప్రారంభించగా, ప్రస్తుతం 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు బుగ్గారం మండలానికి చెందిన విద్యార్థులు ధర్మపురి కస్తూర్బా గాంధీ విద్యాలయంలోనే చదువుకుంటున్నారు. అయితే అక్కడ ఇప్పటికే 6వ తరగతి నుంచి12వతరగతి వరకు తరగతులు నిర్వహించబడుతున్నాయి. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో తరగతి గదులు, వసతి సదుపాయాలు సరిపోవడం లేదని సమాచారం. ఈ పరిస్థితుల్లో బుగ్గారం విద్యార్థులు అనేక అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బుగ్గారం మండల కేంద్రానికి కేజీబీవీ మంజూరు అయి రెండేళ్లు గడుస్తున్నా, నిర్మాణ పనులపై ఇప్పటికీ స్పష్టమైన చర్యలు లేకపోవడంపై స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అధికారులు మాత్రం తరచూ స్థల పరిశీలనలకే పరిమితమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణం పూర్తయ్యేంతవరకు కనీసం బుగ్గారం మండల కేంద్రంలోనే తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తే బాలికలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తల్లిదండ్రులు కోరుతున్నారు.చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద, మధ్యతరగతి బాలికలకు కస్తూర్బా గాంధీ విద్యాలయం ఒక వరంగా మారుతుందని, ఇది బాలికల విద్యాభివృద్ధికి కీలకమని వారు పేర్కొంటున్నారు. అయితే నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం, బుగ్గారంలో తరగతులు నిర్వహించకపోవడం వల్ల భవిష్యత్తులో కేజీబీవీ మంజూరు రద్దయ్యే ప్రమాదం ఉందేమోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బుగ్గారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి, పేద మరియు మధ్యతరగతి బాలికలకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కరీంనగర్‌లో కబడ్డీ ఆట మొదలైంది

## కాంగ్రెస్-ఎంఐఎం మధ్య రూ.100 కోట్ల డీల్- కాంగ్రెస్, మజ్లీస్ పార్టీలను చిత్తుగా ఓడించండి

## -కేంద్ర మంత్రి బండి సంజయ్ -కాషాయమయమైన కరీంనగర్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 8( ప్రజాజ్యోతి):**

కరీంనగర్‌లో ఇప్పుడు కబడ్డీ ఆట మొదలైందని, కాంగ్రెస్--ఎంఐఎం వర్సెస్ 100 కోట్ల డీల్ నడిచాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.కరీంనగర్ నగరం బీజేపీ కాషాయ రంగుతో తళుక్కుమంది. కరీంనగర్ కలెక్టరేట్ రెవెన్యూ గార్డెన్స్ నుంచి ప్రారంభమైన బీజేపీ విజయ సంకల్ప ర్యాలీ ప్రతిమ మల్టిప్లెక్స్, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, వెంకటేశ్వర స్వామి ఆలయం, అమరవీరుల స్థూపం, పోస్టాఫీస్ మీదుగా టవర్ సర్కిల్‌కు చేరుకుంది. భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడంతో టవర్ సర్కిల్ కాషాయ సంద్రంగా మారింది.ర్యాలీ అనంతరం టవర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, ఎంఐఎం కలిసి రూ.100 కోట్ల డీల్ చేశాయని, పెద్ద ఎత్తున ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్‌లో ఇప్పుడు కబడ్డీ ఆట మొదలైందని, కాంగ్రెస్--ఎంఐఎం వర్సెస్ బీజేపీ మధ్య పోటీ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్, ఎంఐఎం రహస్య సమావేశం నిర్వహించాయని, బీజేపీ 50 సీట్లలో గెలుస్తోందని గ్రహించి ఓట్ల కొనుగోలుకు సిద్ధమయ్యారని విమర్శించారు. పాకిస్తాన్‌ను చిత్తు చేసినట్టే కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు.బీజేపీకి ఇల్లు, కుటుంబం ముఖ్యం కాదని, దేశం, ధర్మమే ముఖ్యమని బండి సంజయ్ స్పష్టం చేశారు. రామాయణంలో రాముడికి రావణుడు గుర్తొచ్చినట్లే, మహాభారతంలో పాండవులకు కౌరవులు గుర్తొచ్చినట్లే, తనకు కూడా ఎప్పుడూ కౌరవులే గుర్తొస్తారని వ్యాఖ్యానించారు.కరీంనగర్ ప్రజలారా... ఈ రెండు రోజులు బీజేపీకి సమయం ఇవ్వాలని, కాంగ్రెస్, ఎంఐఎంలకు ఒక్క సీటు కూడా రానీయకుండా చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. తాను కరీంనగర్‌కు రక్షణ కవచంగా మారుతానని, నిర్లక్ష్యం చేస్తే నగరం సర్వనాశనం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రతి కార్యకర్త ఒక్కో బస్తీని దత్తత తీసుకుని గంపగుత్త ఓట్లను బీజేపీకి వేయించాలని సూచించారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర నిధులు తీసుకువచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ విజయ సంకల్ప ర్యాలీలో సుమారు 50 వేల మందికి పైగా కాషాయ కార్యకర్తలు పాల్గొనడంతో కరీంనగర్ జనసంద్రంగా మారింది. బండి సంజయ్ వ్యాఖ్యలు నగర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.



# ఆత్మవిశ్వాసంతో విజయం వైపు...

## కాకతీయ విద్యాసంస్థల్లో మోటివేషన్ క్లాసులు

**-విద్యే సమాజానికి ఆయుధం - నాణ్యమైన విద్యే లక్ష్యం**

**-కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు**








**జమ్మికుంట, ఫిబ్రవరి08( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థలలోచదివే సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ 9,10 తరగతుల విద్యార్థులకు ఆదివారం ఓ ఫంక్షన్ హాల్ లో మోటివేషన్ క్లాసులు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేటర్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర ముఖ్య అతిథిగా హాజరై కాకతీయ విద్యాసంస్థల అధినేత చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు అందించడమే కాకతీయ విద్యాసంస్థల ప్రధాన ధ్యేయమన్నారు. గత 33 సంవత్సరాలుగా వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని, పేరు పొందిన పెద్దపెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దామని తెలిపారు. ప్రముఖ మోటివేటర్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఉత్సాహపూరితమైన మోటివేషన్ క్లాసు ఇచ్చారు.. రానున్న పదవ తరగతి పరీక్షలపై విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టడమే లక్ష్యంగా ఈ మోటివేషన్ క్లాసులు నిర్వహించామని ఆయన తెలిపారు. పరీక్షలను భయంగా కాకుండా ఒక అవకాశంగా చూడాలని, ఆత్మవిశ్వాసంతో చదువుకుంటే విజయం తప్పకుండా వరిస్తుందని విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకుని విద్యార్థులు కష్టపడి చదివి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి కుటుంబ పోషణకు తోడ్పడాలని సూచించారు. సమాజంలో గౌరవం, పేరు ప్రతిష్టలు సాధించాలంటే విద్యే ఆయుధమని స్పష్టం చేశారు. 33 సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులుగా తీర్చిదిద్దిన కాకతీయ విద్యాసంస్థల్లో చదవడం విద్యార్థుల అదృష్టమని రాఘవేంద్ర పేర్కొన్నారు. రాబోయే పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు...ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల సుదీర్ఘ సేవలతో గ్రామీణ ప్రజల" జీవన రక్షకుడు"

**-డాక్టర్ సత్యనారాయణ స్వామి. గ్రామంలో పుట్టి -గ్రామీణానికే ప్రాణం పోసిన సామాజిక వైద్యుడు.**

**-పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక ప్రజాజ్యోతి కథనం**

**- గ్రామంలో పుట్టి గ్రామాలకి ప్రాణం పోసిన సామాజిక వైద్యుడు**



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రజల ఆరోగ్యమే తన లక్ష్యంగా సేవే తన జీవితంగా మలుచుకున్న వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ స్వామి సుమారు నాలుగు దశాబ్దాల నిరంతర వైద్య సేవలు అందిస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న డాక్టర్ సత్యనారాయణ స్వామి పదిర గ్రామంలోని పుట్టి పెరిగి ప్రాథమిక విద్యను పూర్తి చేశారు, అనంతరం హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వైద్య విద్యను అభ్యసించి మంచి అవకాశాలు ఉన్నప్పటికీ పట్టణ జీవితం వైపు మొగ్గు చూపకుండా తాను పెరిగిన ప్రాంతానికి తిరిగి వచ్చి ప్రజలకు సేవ చేయాలని సంకల్పించారు .1983లో84 నుంచే సేవా ప్రయాణానికి శ్రీకారం .సుమారు ఎల్లారెడ్డిపేట నుంచి వైద్య సేవలను ప్రారంభించిన డాక్టర్ సత్యనారాయణ స్వామి ఆ రోజుల్లో సౌకర్యాలు లేని పరిస్థితుల్లోనూ మోటార్ సైకిల్ ద్వారా గ్రామ గ్రామాలకు వెళ్లి చికిత్సలు అందించిన సేవా తత్పరుడు కార్యక్రమంలో తనదైన శైలు వైద్యవృత్తిని అభివృద్ధి చేస్తూ అశ్విని నర్సింగ్ హోమ్ ను స్థాపించారు. మానవత్వమే మూలధనం పేదలకే వైద్యం అందించాలనే ఆశయం. .డాక్టర్ సత్యనారాయణ స్వామి సేవలో ప్రత్యేకత ఏమిటంటే రాత్రి పగలు తేడా లేకుండా అత్యవసరవైద్యం అందించడము ,పాముకాటు ,విషసేవన కేసుల్లో వందల ప్రాణాలు రక్షణ పాముకాటుకు గురైన వారిని నైపుణ్యం వైద్యం అందించడం క్రిమిసంహారక మందులు తాగి ఆత్మహత్యకు పాల్పడిన వారిని ప్రాణాపాయం నుంచి బయటపడేసిన సంఘటనలు వందల సంఖ్యలో ఉన్నాయని చెప్పుకుంటారు. సత్యనారాయణ స్వామి ప్రసవాలు, రోడ్డు ప్రమాదాలకు, ఆపరేషన్ల చికిత్సల్లో కీలకపాత్ర అశ్విని నర్సింగ్ ద్వారా వందల సంఖ్యలో పురిటి ప్రసవాలను అనేక ఆపరేషన్ ,రోడ్డు ప్రమాదాల గాయపడిన వారికి తక్షణ సహాయాన్ని చికిత్సను అందించారు. కామారెడ్డి నుంచి 30 కిలోమీటర్లు సిరిసిల్లకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏకైక నమ్మకమైన గ్రామీణ ఆస్పత్రిగా అశ్విని నామ సింహం పేరుంది ,సిద్దిపేట ,కామారెడ్డి ,సిరిసిల్ల ప్రజలకు గ్రామీణ ప్రజలకు ప్రతి గ్రామంలో వైద్యం అవసరం వస్తే ముందుగా గుర్తు వచ్చే పేరు డాక్టర్ సత్యనారాయణ స్వామిగా చెప్పుకున్నారు. .డాక్టర్ కి ఎన్నో అవార్డులను అందించారు. ప్రభుత్వము ఉత్తమ వైద్యునిగా ప్రభుత్వ ,ప్రైవేటు ,లైన్స్ క్లబ్ లాంటి ఎన్నో సంస్థలు అవార్డులు అందించారని చెప్పవచ్చును. జన్మదిన శుభ సందర్భంగా నాలుగు దశాబ్దాలు ప్రజల ప్రాణాలను కాపాడుతూ సేవ దీపంలో వెలుగుతున్న ఈ సామాజిక వైద్యునికి గ్రామీణ ప్రజల తరపున హృదయపూర్వక అభినందనలు. .

# గల్ఫ్ లో కంచర్ల యువకుడు ఆత్మహత్య.





**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన వారి గొప్పల రాకేష్ 24 సంవత్సరాలు గల యువకుడు ఉపాధి నిమిత్తం దుబాయ్ కి కంపెనీ వీసా పై వెళ్లారు .జీతం తక్కువ ఉండి అప్పులు తీర్చలేక మనస్థాపం చెంది శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడని దుబాయ్ లో ఉన్న తన స్నేహితులు సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు .కంచర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పోతుగల్ గ్రామంలో పాఠశాల వజ్రోత్సవ వేడుకలకు పూర్వ విద్యార్థుల సహకారం



**ముస్తాబాద్, జనవరి 8( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994--1995 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు అభినందనీయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న పాఠశాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు, అలాగే పాఠశాలలో అవసరమైన వసతుల కోసం తమవంతు సహకారంగా రూ. 25,000/- రూపాయలను ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు కి అందజేశారు.అనంతరం అదే బ్యాచ్కు చెందిన తమ సహపాఠి పిట్ల దేవరాజు గత నెల మస్కట్ దేశంలో గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకుని, 1994--1995 పదవ తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి మానవతా భావంతో రూ. 40,000/- రూపాయలను దేవరాజు కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. స్నేహబంధం, మానవీయ విలువలను చాటుకున్న ఈ చర్యకు గ్రామ ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, భూపతి, గౌతమ్ రావు, పెద్దిగారి శ్రీనివాస్, వార్డు సభ్యులు జంగ రాజు, వంగపెల్లి కనుకయ్య, తోట ధర్మేందర్, నాంపెల్లి రమేష్ పాల్గొన్నారు. అలాగే 1994--1995 పూర్వ విద్యార్థులు గణేష్ గౌడ్, మహమ్మద్ నజీర్, రాజు, బాబు, రాజలింగం, కొత్వాలి రాజు, బాలయ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెద్దపులి సంచారం

**-చిగురుమామిడి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ హెచ్చరిక**



**చిగురుమామిడి:,( ప్రజా జ్యోతి):**కోహెడ మండలంలో పెద్దపులి సంచారం వార్త ఇప్పుడు చిగురుమామిడి మండలం స్థానిక గ్రామాలను వణికించేస్తోంది.కొద్దిరోజుల క్రితం సిద్దిపేట ప్రాంతం నుంచి జనగాం వైపు వెళ్లిన పెద్దపులి, మళ్లీ అదే మార్గంలో వెనుతిరిగి ప్రస్తుతం కోహెడ సమీప అటవీ ప్రాంతంలో తిష్టవేసినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు.పులి కదలికలు చిగురుమామిడి మండల సరిహద్దులకు చేరువలో ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది.మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రానున్న రెండు రోజుల పాటు అత్యంత జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతే తప్ప నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లకూడదని అధికారులు గట్టిగా హెచ్చరిస్తున్నారు.?ముఖ్యంగా రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు, పశువుల కాపరులు అడవి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని అటవీ శాఖ సూచిస్తోంది.గ్రామాల్లో రాత్రి వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అటవీ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరుతున్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా పులి అడుగుజాడలు కనిపించినా లేదా పశువులపై దాడి జరిగినట్లు గమనించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా అటవీ శాఖ వారి సెల్ నెంబర్ 92477 40525 కు వెంటనే సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.

# పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

- పోలింగ్,కౌంటింగ్ సందర్భంగా మద్యం,కల్లు దుకాణాలు మూసి వేయాలి

- ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరగనున్న ములుగు జిల్లా కేంద్రంలో ఈనెల 09వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని,ఎన్నికలు ముగిసే వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో ములుగు జిల్లా కేంద్రంలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. ఎఫ్ఎస్ టి,ఎస్ఎస్ టి, ఎంసిసి బృందాలు,పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈనెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను,కల్లు దుకాణాలు మూసివేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈనెల 13న మద్యం,కల్లు దుకాణాలుమూసివేయాలని,కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమలులో ఉంటుందని తెలిపారు.

# ఎన్నికల నిర్వహణ కేంద్రాలను కౌంటింగ్ హాళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నర్సంపేట 8 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత గా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులకు సూచించారు.ఆదివారం నర్సంపేట మున్సిపాలిటీకి సంబంధించిననర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ (=వషివజ్‌అశీఅ) కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించి, పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంతంగా,పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండాముందస్తుచర్యలుతీసుకోవాలనిఆదేశించారు.అదేవిధంగా, సామగ్రి పంపిణీ మరియు స్వీకరణ ప్రక్రియలు సకాలంలో పూర్తయ్యేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీఓ సుమా, సీపీసీడీఓ పుష్పలత, మ్యూనిసిపల్కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ పెద్ద కోర్పోల్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ




**చెన్నారావుపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** నెక్కొండ మండలంలోని పెద్ద కోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అండగా నిలిచేందుకు ఒక పూర్వ విద్యార్థి గొప్ప మనసుతో ముందుకు వచ్చారు. విద్యాధికులు, సామాజిక సేవాభిలాషి సూరం జగన్ తన తండ్రి స్వర్గీయులు సూరం ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం, పాఠశాలకు దూర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థులకు సైకిళ్లను బహుకరించారు.అలసట లేని చదువు కోసం.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కిలోమీటర్ల కొద్దీ నడిచి రావడం వల్ల అలసటకు గురవుతున్నారని, అది వారి చదువుపై ప్రభావం చూపుతోందని గమనించిన జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గ్రామంలో రక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయన గతంలోనే సహకారం అందించారు.విద్య, ఆరోగ్యం, యువత అభివృద్ధికి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎస్సై మహేందర్,సర్పంచ్ రేణుక శ్రీనివాస్, ఉపసర్పంచ్ బండారి మమత రాజ మహేందర్,గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి.కొట్టె స్వరూప ను కౌన్సిలర్గా భారీ మెజార్టీతో గెలిపించా

మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రచారం



**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి పట్టణ ంలోని 24వ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టే స్వరూప . చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని. కాంగ్రెస్ పార్టీ కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ పలు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి. గోపగోని సారయ్య గౌడ్ .ఆదివారం రోజున ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. అధికార పార్టీకి ఓట్లు వేస్తే ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు .సహకారంతో. అభివృద్ధి చేపిస్తామని. ఆయన ఓటర్లకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని. ఓటర్లను కోరారు. ఆయన వెంట. సర్పంచ్ మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్



**నర్సంపేట 8 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** నర్సంపేట రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట ఎంపిడిఓ కార్యాలయంలో నర్సంపేట మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల13వ తేదీన నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా,ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాలని సూచించారు.కౌంటింగ్ సూపర్వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్లు తమకు అప్పగించిన విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని,ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగావిధులునిర్వర్తించాలనితెలిపారు.అదేవిధంగా,క ౌంటింగ్ కేంద్రాల్లో క్రమశిక్షణ,సమన్వయం పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో లెక్కింపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రాంరెడ్డి,ఆర్డీఓ సుమ,మాస్టర్ ట్రైనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు లో రాష్ట్ర మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్నర్ మీటింగ్ కు బారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ మండల శ్రేణులు



**రాయపర్తి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి:** తొర్రూరు పట్టణ కేంద్రానికి ఆదివారం సాయంత్రంతెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సాయంత్రం 5:30, నిమిషాలకు కార్నర్ మీటింగ్కు వస్తున్నారనే సమాచారం మేరకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ నాయకులువివిధ వాహనాల ద్వారా భారీగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమానికి తరలిని వెళ్లిన వారిలోనూతనంగా ఎనికైన ప్రజాపతినిధులుఅన్ని మండల,గ్రామ పార్టీ ముఖ్యనాయకులుగ్రామ పార్టీ ఇంచార్జిలుమాజీ సర్పంచ్లు ఉఎంపీటీసీలుగ్రామ పార్టీ అధ్యక్షులు ఉ కార్యదర్శిలు మండల నాయకులు తరలి వెళ్లారు.